1St Happy Work Anniversary. Year

షణ్ముఖ SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers — THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 211 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 27 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 211 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 27 June 2025 PAGES : 8 PRICE : 3/-


# గంజాయి బ్యాచ్‌కు సహకరిస్తే.. గుణపాఠం తప్పదు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 26)

గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు.

"రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ తెదేపా. మతసామరస్యాన్ని కపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణచివేస్తాం. గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించింది " అని సీఎం అన్నారు." గంజాయికి బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి వినియోగం వల్ల అసాంఘిక చర్యలకు పాల్పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లోనూ మత్తుపదార్థాలు అమ్ముతున్నారు. 'ఈగల్' పేరుతో గంజాయిపై రాష్ట్ర వ్యాప్తంగా డేగ కన్ను ఉంటుంది. ఇప్పటికైనా మారకపోతే రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే.. అదే వారికి చివరి రోజు అవుతుంది. 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశాం. 1972కు మెసేజ్ పంపితే కాపాడే బాధ్యత తీసుకుంటాం. మద్యం ఆదాయంలో 2శాతం డ్రగ్స్ నిర్మూలనకు ఖర్చు చేస్తాం. రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో 56 డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి సినీనటులు కూడా ముందుకురావాలి. ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇరాన్‌దే గెలుపు.. అమెరికాను చెంపదెబ్బ కొట్టాం

### ఖమేనీ తొలి స్పందన ఇదే



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 26)

ఇజ్రాయెల్- ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ తొలిసారి స్పందించారు. 12 రోజుల పాటు కొనసాగిన ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌పై తమ దేశమే విజయం సాధించిందని ఆయన ప్రకటించారు. అలాగే, అమెరికా స్థావరాలపై దాడి చేయడం ద్వారా అగ్రరాజ్యానికి గట్టి చెంపపెట్టు లాంటి సమాధానం -మిగతా 2లో

## కొన్ని దేశాలకు సీమాంతర ఉగ్రవాదం ఒక పాలసీ.. పాక్‌పై రాజ్‌నాథ్ సింగ్ విమర్శ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 26)

కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాద విధానాన్ని సాధనంగా ఉపయోగిస్తున్నాయని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. చైనా లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. -మిగతా 2లో

## కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖైదు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 26)

భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975లో విధించిన ఆత్యయిక పరిస్థితి ఓ చీకటి అధ్యాయమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి ఉల్లంఘనకు గురైన తీరును భారతీయులెవరూ విస్మరించలేరని పేర్కొన్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50ఏళ్లయిన సందర్భంగా బుధవారం ప్రధాని మోదీ సామాజిక మాధ్యమాల్లో పలు పోస్టుల ద్వారా తన అనుభవాలను, అభిప్రాయాలను వెల్లడించారు. 'ఎమర్జెన్సీతో ప్రాథమిక హక్కులను హరించారు. పత్రికా స్వేచ్ఛను తుడిచిపెట్టారు. అనేక మంది రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, సాధారణ పౌరులను జైలులో పెట్టారు. నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్నే ఖైదు చేసింది' అని మండిపడ్డారు. ఆత్యయిక పరిస్థితి -మిగతా 2లో

## శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వంతోనే అభివృద్ధిలో వేగం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 26)

రాజమహేంద్రవరం అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తీరం వెంట నాగరికత, భాష అన్నీ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు జన్మనిచ్చిన నేల ఇది అని చెప్పారు. "ఆదికవి నన్నయ్యతో పాటు ఎంతో మంది కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇది. ఎంతో కాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకం. పర్యటక రంగంలో యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ఏటా 4 లక్షల మంది -మిగతా 2లో

## జగన్ ర్యాలీలపై నిషేధం విధించాలి: షర్మిల

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 26)

వైకాపా అధినేత వైఎస్ జగన్ చేసే ర్యాలీలు, బల ప్రదర్శనలను నిషేధించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పోలీసుల సూచనలను పాటించకుండా జగన్ తప్పు చేశారన్నారు. ఇటీవల పల్నాడులో జగన్‌తో కరచాలనం చేసేందుకు వచ్చి ఓ వృద్ధుడు కారు కింద పడ్డాడని.. అయినా డ్రైవర్ పట్టించుకోకుండా వెళ్లారని ఆమె మండిపడ్డారు. కనీస మానవత్వం లేకుండా పక్కకు లాగి ర్యాలీగా వెళ్లారన్నారు. సొంత పార్టీ కార్యకర్తపైనా మానవత్వం లేకుండా వ్యవహరించారంటూ షర్మిల ఆక్షేపించారు.



## యువత మాదకద్రవ్యాలను తిరస్కరించాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 26)

యువత మాదకద్రవ్యాలను తిరస్కరించాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. మెరుగైన భవిష్యత్ కోసం యువశక్తిని ఉపయోగించుకోవాలన్నారు. డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. కఠినంగా చట్టాల అమలు, నిఘా ద్వారా మాదకద్రవ్యాలను అరికట్టడానికి ప్రభుత్వం చొరవ చూపుతోందని లోకేశ్ అన్నారు.



**డ్రగ్స్ రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు ధ్యేయం: శాప్ ఛైర్మన్ రవినాయుడు**

విజయవాడలోని శాప్ కార్యాలయంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. 'డ్రగ్స్ వద్దు - క్రీడలు ముద్దు' అంటూ ప్లకార్డులు పట్టుకుని క్రీడాకారులు నినాదాలు చేశారు. ముఖ్య అతిథిగా అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ మైనేని పాల్గొన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు ధ్యేయం అన్నారు. డ్రగ్స్ మహమ్మారిపై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణకు శాప్ పూర్తిస్థాయిలో కృషి చేస్తోందని పేర్కొన్నారు. సాకేత్ మైనేని మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ విడిచిపెట్టి క్రీడల్లో రాణించాలని సూచించారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో అభివృద్ధి పరుగులు గజేంద్ర సింగ్ షెకావత్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 26)

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్నో ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల రూపకల్పనకు సీఎం చంద్రబాబు , డిప్యూటీ పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని చెప్పారు.

"అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం ఆనందదాయకం. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో పర్యటక అభివృద్ధి వేగవంతమైంది. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. దేశంలో పర్యటకుల సందర్శన మరింత పెరిగింది. ప్రపంచంలో పర్యటకుల శాతం వేగంగా పెరిగింది భారత్‌లోనే. టూరిజం అభివృద్ధికి ఏపీలో అనుకూల పరిస్థితులు ఉన్నాయి. ఆధ్యాత్మికంగానూ రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది. ఏపీలో పర్యటక రంగ అభివృద్ధికి సుమారు రూ.450 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశాం. స్వదేశీ దర్శన్, ప్రసాద్, సాస్కి, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్(సీబీడీడీ) తదితర స్కీమ్‌ల ద్వారా పర్యటక రంగ -మిగతా 2లో

## అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన గజేంద్రసింగ్ షెకావత్, పవన్ కల్యాణ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 26)

రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్టుకు కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏపీ మంత్రి కందుల దుర్గేశ్, ఎంపీ పురందేశ్వరి పాల్గొన్నారు. పుష్కర ఘాట్ వద్ద రూ.94.44 కోట్ల వ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్టు చేపట్టారు. దీంతో చారిత్రక నగరం రాజమహేంద్రవరం ఇకపై పర్యాటక శోభను సంతరించుకోనుంది. విదేశీ పర్యాటకులనూ ఆకర్షించేలా నగరం, చుట్టుపక్కల ప్రాంతాలను తీర్చిదిద్దేందుకు అఖండ గోదావరి ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పుష్కరాల నాటికి ఇది పూర్తి కానుంది. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో చేపట్టే స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ -మిగతా 2లో



## రాజ్యాంగమే అత్యున్నతమైంది.. పార్లమెంట్ కాదు: సీజేఐ గవాయ్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 26)

భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలున్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. "చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత -మిగతా 2లో



# ఇరాన్‌దే గెలుపు.. అమెరికాను చెంపదెబ్బ కొట్టాం

ఇచ్చామని వ్యాఖ్యానించారు. జూన్ 19 తర్వాత తొలిసారిగా ఇరానియన్ స్టేట్ టెలివిజన్‌లో ఖమేనీ వ్యాఖ్యల వీడియో ప్రసారమైంది. అమెరికా జోక్యం చేసుకోకపోతే ఇజ్రాయెల్ నాశనమవుతుందని అగ్రరాజ్యం భావించడం వల్లే ఈ యుద్ధంలో జోక్యం చేసుకుందన్నారు. అయితే, ఈ యుద్ధం వల్ల అమెరికా ఎటువంటి ప్రయోజనం సాధించలేకపోయిందని ఎద్దేవా చేశారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ విజయం సాధించింది. అమెరికాను చెంపదెబ్బ కొట్టింది. సోమవారం ఖతార్‌లో అమెరికా కీలక స్థావరాల్లో ఒకటైన అల్ ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది. ఇందులో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా కేంద్రాలను యాక్సెస్ చేయగలదు. అవసరమనుకుంటే దాడులూ చేయగలదు. భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు పునరావృతం కావొచ్చు. ఏదైనా దురాక్రమణ జరిగితే.. శత్రువు కచ్చితంగా భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని ఖమేనీ హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి రోజులు గడుస్తున్నా అలీ ఖమేనీ బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆయన ఎక్కడ ఉన్నారంటూ వస్తోన్న వార్తల నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు.

# కొన్ని దేశాలకు సీమాంతర ఉగ్రవాదం ఒక పాలసీ.. పాక్‌పై రాజ్‌నాథ్ సింగ్ విమర్శ

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎస్సీఓ రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొనడం నాకు ఆనందంగా ఉంది. ఇందులో కొత్త సభ్యుడిగా చేరిన బెలారస్‌కు అభినందనలు. కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాదాన్ని ఒక విధాన సాధనంగా ఉపయోగించుకుంటున్నాయి. పలు దేశాలు (పాక్ పేరును ప్రస్థావించకుండా) ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నాయి. అలాంటి ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదు. ఎస్సీఓ అలాంటి దేశాలను విమర్శించడానికి వెనుకాడకూడదు.

శాంతి, ఉగ్రవాదం ఎప్పటికీ కలిసి ఉండలేవు. ఉగ్రవాదుల చేతుల్లో విధ్వంసాలకు కారణమయ్యే ఆయుధాలు ఉండకూడదు. ఈ సవాళ్లను ఎదుర్కోడానికి నిర్ణయాత్మకమైన చర్య అవసరం. సామూహిక భద్రత కోసం ఈ దుష్టశక్తులకు వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా ఐక్యం కావాలి' అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను పెంచి పోషించే దేశాలు అందుకుతగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పవన్నారు. ఈసందర్భంగా ఆయన ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని గురించి కూడా మాట్లాడారు. దీనికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి కూడా వివరించారు.

## మొదటిపేజీ తరువాయి

# శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వంతోనే అభివృద్ధిలో వేగం

పర్యటకులు పెరిగే అవకాశముంది. శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామంటే దానికి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కారణం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యటక కేంద్రాలకు పునరుజ్జీవం అందించాలని కోరుతున్నాం. రాజస్థాన్‌లో వీరులు పుట్టిన నేల నుంచే గజేంద్ర సింగ్ షెకావత్ వచ్చారు. ఆంధ్రుల పౌరుషం ఉన్న ఈ నేల స్వభావాన్ని అర్థం చేసుకుంటున్నారు" అని పవన్ కల్యాణ్ చెప్పారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో అభివృద్ధి పరుగులు గజేంద్ర సింగ్ షెకావత్

అభివృద్ధికి కేంద్రం దోహదం చేస్తోంది. స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా అరకు, బొర్రా గుహలు, లంబసింగి, సూర్యలంక బీచ్‌లను అభివృద్ధి చేస్తున్నాం. ప్రసాద్ స్కీమ్ ద్వారా ఆధ్యాత్మిక టూరిజానికి బాటలు వేస్తున్నాం. అమరావతి, శ్రీశైలం దేవాలయాల్లో భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నాం. సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఆ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. అన్నవరం దేవాలయంలో టెండర్ల ప్రక్రియ పూర్తయింది" అని గజేంద్ర సింగ్ షెకావత్ చెప్పారు. అమరావతి, పోలవరం.. ఇలా అన్నింటికీ కేంద్రం సహకారం: పురందేశ్వరి డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటే అభివృద్ధి సాధ్యమని ఆనాడు చెప్పామని భాజపా ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి అన్నారు. ప్రజలు తమపై నమ్మకంతో ఆశీర్వదించి గెలిపించారని చెప్పారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఒక భాగమని పేర్కొన్నారు. అమరావతి, పోలవరం ఇలా అన్నింటికీ కేంద్రం సహకారం అందిస్తోందని చెప్పారు. అనేక పర్యటక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకుంటున్నట్లు వివరించారు. చారిత్రక ప్రాధాన్యత గుర్తించి అభివృద్ధి చేసేందుకు కేంద్రం సాయమందిస్తోందని పురందేశ్వరి తెలిపారు.

# రాజ్యాంగమే అత్యున్నతమైంది.. పార్లమెంట్ కాదు: సీజేఐ గవాయ్

రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి" అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేకపోయారన్నారు.

# అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన గజేంద్రసింగ్ షెకావత్, పవన్ కల్యాణ్

(సాస్కి) కింద రూ.94.44 కోట్లతో రాజమహేంద్రవరంలోని పుష్కరాల రేవు, 127 ఏళ్ల చరిత్ర ఉన్న హేవలాక్ వంతెన రూపురేఖలు మార్చడంతో పాటు గోదావరి మధ్యలో 116.97 ఎకరాల్లో బ్రిడ్జిలంక (హేవలాక్ వంతెన, రోడ్‌కం రైల్వే బ్రిడ్జి మధ్య ప్రాంతం)ను వినోద కేంద్రంగా మార్చనున్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు తర్వాత ఏడాదికి సగటున 18 లక్షల నుంచి 20 లక్షల మంది పర్యాటకులు వస్తారని యంత్రాంగం అంచనా వేస్తోంది. స్థానికంగా హోటళ్లు, రెస్టారెంట్లు, రవాణా, ఇతర రంగాలు విస్తరించడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 8 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖైదు

విధించడాన్ని వ్యతిరేకిస్తూ పోరాడిన ప్రతి ఒక్కరికీ సెల్యూట్ చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం దిల్లీలో సమావేశమైన కేంద్ర కేబినెట్..ఆత్యయిక పరిస్థితిని వ్యతిరేకిస్తూ తీర్మానం ఆమోదించింది. అసంఖ్యాకులైన ఎమర్జెన్సీ బాధితుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు గౌరవించుకోవాలనీ నిర్ణయించింది.

సాధువుగా...అగర్‌బత్తీల విక్రేతగా..దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని..ప్రధాని మోదీపై ప్రచురించిన పుస్తకాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆవిష్కరించారు. 'ఎమర్జెన్సీ డైరీస్–ఇయర్స్ దట్ ఫోర్జ్‌డ్ ఎ లీడర్' అనే పేరుతో ప్రచురితమైన ఈ పుస్తకంలో ఆత్యయిక పరిస్థితి సమయంలో మోదీ జీవిత ప్రయాణ విశేషాలను వివరించారు. మాజీ ప్రధాని దేవెగౌడ ముందుమాట రాశారు. ఎమర్జెన్సీ విధించే నాటికి మోదీ 25 ఏళ్ల వయసు వారని అమిత్ షా తెలిపారు. సంఘ్ ప్రచారకుడైన మోదీ.. ఇందిరాగాంధీ నియంతృత్వ పోకడలను వ్యతిరేకిస్తూ నగరాల్లో, గ్రామాల్లో ప్రచారం చేశారని వెల్లడించారు. ప్రభుత్వ నిర్బంధాన్ని తప్పించుకునేందుకు అజ్ఞాతంలో ఉంటూ, మారువేషాల్లో తిరిగారని చెప్పారు. సాధువుగా, సర్దారుగా, అగరబత్తీలు, పత్రికల విక్రేతగా ఎమర్జెన్సీ విధింపును వ్యతిరేకిస్తూ ప్రచారం చేశారని వివరించారు. అదే పట్టుదలతో 2014లో వారసత్వ రాజకీయాలను బద్ధలుకొట్టారని షా తెలిపారు. ఎమర్జెన్సీలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను నేటితరానికి తెలియజేయడానికే భాజపా ప్రభుత్వం జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా పాటిస్తున్నట్లు వెల్లడించారు.

**వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే భాజపా డ్రామా: ఖర్గే**

ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తదితర భాజపా నేతలు కాంగ్రెస్‌పై చేస్తోన్న విమర్శలను ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తిప్పికొట్టారు. మోదీ నేతృత్వంలో దేశంలో గత 11 ఏళ్లుగా అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని ఆరోపించారు. తమ పాలనా వైఫల్యాలను దాచిపెట్టడానికే 'సంవిధాన్ హత్య దివస్' పేరుతో భాజపా నేతలు డ్రామా ఆడుతున్నారని ధ్వజమెత్తారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

## డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు పాత్ర పై అవగాహన




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 26)**

మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మార్కాపురంలోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్ట పరమైన చర్యలు, శిక్షలు, డ్రగ్స్ వ్యసనం నుంచి ఎలా బయటపడాలి, డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు పాత్ర తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మార్కాపురం ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం. వెంకటరెడ్డి కొందరు గమ్మత్తును ఆస్వాదించేందుకు, మరికొందరు మానసిక ఒత్తిడి, సమస్యలు వలన, విద్యార్థులు, యువత కొత్త పరిచయాలు ద్వారా చెడు వ్యసనాలతో డ్రగ్స్ సేవించడం మొదలు పెడతారని, తుదకు వాటికి బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. డ్రగ్స్ వాడకం వలన శరీరంలో నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ఎక్కువ ప్రభావం ఉంటుందని, క్రమేపి ఇతర వ్యవస్థలపైనా దారుణమైన దుష్ప్రభావాలు ఏర్పడి రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బతిని, శరీరం శుష్కించిపోతుందని, లివర్, ఊపిరితిత్తుల పనితీరు మందగించి, రక్తనాళాలు కుంచించుకుని గుండె అకస్మాత్తుగా ఆగిపోయే పరిస్థితి తలెత్తుతుందని, మెదడు, నరాలు దెబ్బతిని పక్షవాతం వస్తుందని, చివరకు బ్రతికున్న జీవచ్ఛవంలా మారిపోతారని తెలిపారు. గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా, వాటిని కలిగి ఉన్నా %డీణూూ% చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ వలన వాటిని అమ్మిన వ్యాపారులకు మాత్రమే లాభమని, సేవించిన వారికి తీవ్ర నష్టమని, కావున విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలని, ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్ వాడటం అలవాటు చేయరాదని సూచించారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్ అడిక్షన్ నుండి బయట పడాలంటే వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, డి-అడిక్షన్ సెంటర్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయటం వంటివి చేస్తామని తెలిపారు. మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని మార్కాపురం ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు. ఎవరైనా గంజాయి, మాదకద్రవ్యాలు ఉన్నట్లు సమాచారం. పోలీసులకు అందిస్తే వారికి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుందన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కాలేజీ రోడ్డు వరకు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం వెంకటరెడ్డి, గోపాలకృష్ణ, స్టేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

రోడ్డుపై నిరసన.. భారీగా ట్రాఫిక్ జాం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

పొగాకు రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలిపొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రకాశం జిల్లా.. కొండేపిలో పొగాకు రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ గురువారం నాడు రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. పొగాకు మాడు చెక్కలని పేరు పెట్టి కొనడం లేదని ఆరు క్లస్టర్లు పూర్తయిన కొనకుండా వివిధ పేర్లు పెట్టి సాకులు చూపడం తప్ప ప్రభుత్వం కొనుగోలుదారులతో సంప్రదింపులు చేసి వెంటనే ప్రారంభించాలని కోరారు. గిట్టుబాటు ధర కల్పించకపోతే తమకు మరణమే శరణమని రోడ్డుపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి సద్దుపాటు చర్య చేశారు. ఇకనైనా ప్రభుత్వం నిద్రలేచి రైతులను ఆదుకొని గిట్టుబాటు ధర కల్పించి రైతులకు ప్రాణం పోయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# మార్కాపురంను జిల్లా కేంద్రంగా తక్షణమే ప్రకటించాలి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 26)**



నంద్యాల జిల్లా కేంద్రం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి, సున్నిపెంట తదితర ప్రాంతాలకు సుమారు 150 కి.మీల దూరంలో ఉందని, శ్రీశైలం పుణ్యక్షేత్రం ప్రస్తుతం మార్కాపురం డివిజన్ కేంద్రంకు 80 కి.మీ దూరంలో ఉన్నదని,మార్కాపురం జిల్లాలో కలపాల్సిన పరిస్థితులు,అనుకూలతలు ఎన్నో ఉన్నాయని మార్కాపురం జిల్లా సాధకుల వేదిక నాయకులుగోపాలుని హరిహరరావు, పీఎల్‌పీ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ రవీంద్రారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడమైనది. అదే విధంగా 70 కి.మీ దూరంలో ఉన్న వినుకొండను కూడా మార్కాపురం జిల్లాలో కలిపే అవకాశాన్ని పరిశీలించాలని వారిని కోరారు. మార్కాపురం , గిద్దలూరు,ఎర్రగొండపాలెం, దర్శి , కనిగిరి నియోజకవర్గం నంద్యాల జిల్లాలోని శ్రీశైలం సున్నిపెంట ప్రాంతాలను కూడా వీలుంటే వినుకొండను కూడా కలిపి మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లాను ప్రకటించాలని కోరుతూ వినతి పత్రంలో కోరడమైనది. వేదిక ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. వెనుకబడిన మార్కాపురంను జిల్లా చేస్తే పశ్చిమ ప్రకాశ ప్రజల చిరకాల వాంఛ వెలుగొండ ప్రాజెక్టు కూడా త్వరితగతిన పూర్తవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా సాధకుల వేదిక నాయకులు రంగస్వామి గౌడ్, కె అబ్రహాం, రాజ్ కుమార్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, ప్రముఖ యువ న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్, యాదవ మహా సంఘం రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మెట్ల చెంచయ్య యాదవ్, పిన్నిక చక్రపాణి యాదవ్, సీనియర్ బీసి నాయకులు కంచెర్ల నాగార్జున గౌడ్, వెంకటేష్ యాదవ్, రమణ పాల్గొన్నారు.

# కౌలు కార్డుల మంజూరుపై సమావేశం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

తహసీల్దార్, వ్యవసాయ అధికారి అధ్యక్షతన, కౌలు రైతులకు, కౌలు కార్డులు మంజూరు చేయుట గురించి మండల పరిధిలోని వీఆర్వోలు, రెవెన్యూ అధికారులుకు, గ్రామ వ్యవసాయ సహాయకులుకు సమావేశం నిర్వహించడం జరిగింది. తహసీల్దార్




మాట్లాడుతూ, కొండపి మండలానికి 1175 కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాబట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కౌలు కార్డులు వలన రైతులకు ప్రభుత్వం నుంచి కలిగే ప్రయోజనాలు తెలిపారు.

# భవిత కేంద్రాన్ని సందర్శించిన ఐఈ కోఆర్డినేటర్

**(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 26)**



మండలంలోని స్థానిక భవిత కేంద్రాన్ని సహిత విద్యా సమన్వయకర్త నాగేంద్ర నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలుగా విద్యార్థులతో మమేకపై వారి సహజ భావాలను,సామర్థ్యాలను అంచనా వేశారు. కేంద్రంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి వెంకటేశ్వర్లు, ఐఈఆర్పీలు అరుణ్ కుమార్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు ePaper www.shanmukhavelugu.com

3 27.06.25 శుక్రవారం

ప్రజానీకానికి నిత్యం సేవ చేయాలని పరితపించే వ్యక్తి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఏపీఎన్జీవో అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కె శరత్ బాబు, కార్యదర్శి ఆర్‌సీహెచ్ కృష్ణారెడ్డి



2

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# యువత మాదక ద్రవ్యాల వినియోగం వైపు ప్రభావితులు కావద్దు

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

యువత మాదక ద్రవ్యాల వినియోగం వైపు ప్రభావితులు కావద్దని, డ్రగ్స్ రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సంకల్పం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బిఎన్ విజయ కుమార్, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ఎపి మాల సంక్షేమ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి విజయకుమార్, లైవ్ స్టాక్ డెవెలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సందర్భంగా " నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పెద్దఎత్తున ర్యాలీలు, అవగాహన సదస్సులు జరుపుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ప్రకటించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రకాశం జిల్లాను కూడా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా వాటి నియంత్రణే లక్ష్యంగా ప్రతి కళాశాలలో, స్కూల్స్ నందు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రకాశం జిల్లాలో కూడా ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి కేవలం 4 నెలల కాలంలోనే ప్రకాశం జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు, అరికట్టుటకు ప్రభుత్వం పరంగా అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, అన్నీ వర్గాల ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వాములై ప్రకాశం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉంటూ విద్యార్థుల భవిష్యత్తునకు బంగారు బాట వేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, విద్యార్థులకు సూచించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వినియోగం వలన కలుగు దుష్పరిణామాలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదన్నారు. అలాగే రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టుటకు, నియంత్రించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో 30 మందితో ఈగల అనే విభాగాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. నేడు యువత మాదక ద్రవ్యాలను వినియోగిస్తున్నారని వీటిని అరికట్టే దిశగా మాదకద్రవ్యాల నియంత్రణ పట్ల ప్రజలను చైతన్యవంతులను చేస్తూ పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాల్ని నిర్వహించడం వలన నివారణ సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్ళుతూ చదువుపట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ జూన్ 26తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ రవాణా, వినియోగాన్ని నిర్మూలించాలన్న ఉద్దేశ్యంతో ఈగిల్ అనేలా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్నదన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారి భవిష్యత్తు, ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతుందని, దాని ప్రభావం ఆ కుటుంబం పై కూడా పడుతుందన్నారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజంలో త్తమ పౌరులుగా జీవించాలన్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ, యువత కొత్తదనం పట్ల ఆకర్షితులవుతూ ఒకసారి వాడి చూద్దామనే భావనలో ఉండి డ్రగ్స్ వినియోగం దిశగా ప్రభావితులవుతారన్నారని. ఒకసారి డ్రగ్స్ కు అలవాటు పడితే వారు జైలుకు వెళ్ళడం, వారికి ఉద్యోగ అవకాశాలు పొందలేక జీవితం నాశనం అయ్యే పరిస్థితి కలుగుతుందన్నారు. మంచి భారతదేశం, మంచి ఆంధ్రప్రదేశ్ ఉండాలన్న లక్ష్యంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటూ విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి పాఠశాల, కళాశాలలో కమిటీలను ఏర్పాటు చేసి వారికి డ్రగ్స్ (తరువాయి 4లో...)

## ముత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను నిర్మూలించినప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు

### బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 26)

ముత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను సమాజంలో పూర్తిగా నిర్మూలించినప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హెూం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా "నషా ముక్త్ భారత్" కార్యక్రమం గురువారం బాపట్లలో జరిగింది. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీసులు, వివిధ శాఖల సమన్వయంతో బాపట్ల పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీని పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి జెండా ఊపి ప్రారంభించారు. మాదకద్రవ్యాలను వినియోగించరాదంటూ ర్యాలీలో పాల్గొన్న




యువత ప్లకార్డులు చేతబూని పెద్ద పెట్టున నినదించారు. మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం కూడలిలో మానవహారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. గంజాయి ఉత్పత్తి, వాడకం, విక్రయం రవాణా చేయడం నేరమని పార్లమెంటు సభ్యులు కృష్ణ ప్రసాద్ అన్నారు. కొంతమంది వ్యక్తులు చిన్నారులు, యువతనే లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నారని చెప్పారు. సంఘ విద్రోహశక్తులు అక్రమార్జన కోసం పిల్లలకు బలవంతంగా అలవాటు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి దుశ్చర్యలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ప్రభుత్వ విధుల్లో ఉన్నప్పుడు సాధించిన విజయాలను ఆయన గుర్తు చేసుకున్నారు. మంచి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాపట్లలో గంజాయి ఉత్పత్తి, విక్రయాలు, వినియోగాలను పూర్తిగా అరికట్టినట్లు చెప్పారు. వాటి బారిన పడకుండా మన పిల్లలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు తగినట్టుగా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలంటే మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలన్నారు. సంఘవిద్రహశక్తులే మన పిల్లల భవిష్యత్తును పాడు చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలతో కలిగే నష్టాన్ని తెలుసుకుని వాటిని వ్యతిరేకించాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత బానిసలై జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం మేరకు మాదకద్రవ్యాలకు బాపట్ల జిల్లా చోటు ఇవ్వరాదన్నారు. ఇందుకొరకే ప్రజలను విస్తృతంగా చైతన్య పరుస్తున్నట్లు వివరించారు. బాపట్లను నషా ముక్త్ జిల్లాగా (తరువాయి 4లో...)

## మార్గదర్శకులను త్వరగా గుర్తించాలి

### కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి–4 కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేయడంలో కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ప్రత్యేక మార్గదర్శిగా నిలిచారు. వెట్టి చాకిరీ నుంచి విముక్తి పొందిన కుటుంబాలను తాను దత్తత తీసుకుని ఈ పథకం కింద వారికి మార్గదర్శిగా ఉండాలని నిర్ణయించారు.



మార్గదర్శిగా ఉండటంలోనూ, మార్గదర్శకులను గుర్తించడంలోనూ తీసుకోవాల్సిన చర్యలపై గురువారం ప్రకాశం భవనం నుంచి మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో ఆమె ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 74 వేలకుపైగా' బంగారు కుటుంబాలను ప్రాథమికంగా గుర్తించామన్నారు. వీరికి కావాల్సిన అవసరాలను గుర్తించడంతోపాటు వాటిని సమకూర్చి ఆయా కుటుంబాలకు అండగా ఉండే 'మార్గదర్శకుల'ను కూడా త్వరగా గుర్తించాలన్నారు. సంబంధిత వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌లో పొందుపరచాలన్నారు.

సహాయం చేసేందుకు ముందుకు వచ్చే ఎన్ఆర్ఐలు, ఇతర ప్రైవేటు వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలను గుర్తించాలన్నారు. ఎన్ని కుటుంబాలనైనా దత్తత తీసుకోవచ్చని, ఈ విషయంలో పరిమితి ఏమీ లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా హెూదాతో సంబంధం లేకుండా ఆసక్తి ఉన్న అందరూ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ఆమె చెప్పారు. సదరు ఉద్యోగి, అధికారి బదిలీ అయినప్పటికీ ఆ హెూదాలోకి వచ్చినవారు ఆయా కుటుంబాల యోగక్షేమాలను పర్యవేక్షించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మార్గదర్శకులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారితో తాను సమావేశం నిర్వహిస్తానన్నారు. ఆగస్టు 15వ తేదీలోగా ఈ గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని ఆమె అన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం అయ్యేలా ప్రతి వారం సమీక్షిస్తానని కలెక్టర్ ప్రకటించారు. కాగా ఈ వెబ్ సైటులో బంగారు కుటుంబం, మార్గదర్శకుల వివరాలను ఏవిధంగా నమోదు చేయాలో జెడ్పి సీఈవో చిరంజీవి ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. వర్షాలు ప్రారంభమైనందున పారిశుద్ధ్యం, సురక్షిత తాగునీటి సరఫరా తదితర అంశాలకు గ్రామాల్లో ప్రాధాన్యం ఇవ్వాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ బి చిన ఓబులేసు, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్, డీఎస్ఓ పద్మశ్రీ, ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాథ రావు, ఎస్సీ కార్పొరేషన్ (తరువాయి 4లో...)



## పార్టీ పదవులు పొందిన వారు నిబద్ధతతో పనిచేయాలి

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 26)

పార్టీ పదవులు పొందిన వారు నిబద్ధతతో పని చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన మార్కాపురం పట్టణ, మండలాల సర్వసభ్య సమావేశం మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ కాలేజ్ ఎదురుగా ఉన్న వక్కలగడ్డ మల్లికార్జున అపార్ట్మెంట్స్‌లో జరిగింది. సాయంత్రం తర్లుపాడు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర పరిశీలకులు కనుమూరి బాజీ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఏవైనా చిన్న చిన్న ఒడిదుడుకులు ఉన్నా పార్టీకి అందరూ ఐకమత్యంతో సేవలందించాలని సూచించారు. వైసిపి వారు అప్పుడే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికే అన్నమాటకు కట్టుబడి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సామాజిక పెంక్షన్లో ఒకే సారిగా మూడు వేల నుంచి 4 వేలకు పెంచామని, కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ల పథకం అమలు చేశామని, ఈ మధ్యనే తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారందరికీ రూ.13 వేలు అందించామని, దీంతో గ్రామాల్లో, వార్డుల్లో మహిళలు తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నామని, త్వరలో రైతులకు సంవత్సరానికి రూ.20,000లు వారి ఎకౌంట్లో వేయడం (తరువాయి 4లో...)











# యువత మాదక ద్రవ్యాల వినియోగం వైపు ప్రభావితులు కావద్దు

వినియోగం వలన కలుగు దుష్ఫలితాలను వివరిస్తూ పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు నియంత్రణ దిశగా అలవాటు పడిన వారిని డి - అడిక్షన్ సెంటర్లో చేర్పించడం, సరఫరా చేస్తున్న వారిని గుర్తించడం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణకు గంజాయిని అరికట్టుటకు ఐజి నేతృత్వంలో ప్రతి జిల్లా లో 30 మంది తో ఈగిల్ అనే విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 41 కేసులను రిజిస్టర్ చేసి 220 మందిని గుర్తించి అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. అలాగే వారి ప్రవర్తనలో మార్పు వచ్చేలా కూడా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉండడానికి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి అద్దంకి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బిఎన్ విజయ కుమార్, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ఎపి మాల సంక్షేమ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి విజయకుమార్, లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, జనసేన నాయకులు కంది రవిశంకర్, జిల్లా అధికారులు, సుమారు 8000 మంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.















## ప్రజానీకానికి నిత్యం సేవ చేయాలని పరితపించే వ్యక్తి కలెక్టర్ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ఏడాది కాలం పూర్తి చేసుకొన్న సందర్భంగా ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కె శరత్ బాబు, కార్యదర్శి ఆర్‌సీహెచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కె శరత్ బాబు మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజానీకానికి నిత్యం సేవ చేయాలని పరితపించే వ్యక్తి తమీమ్ అన్సరియా అని బంగారు బాల్యం కార్యక్రమానికి స్కొచ్ అవార్డ్ సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని భవిష్యత్‌లో కూడా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. జిల్లా కార్యదర్శి ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి క్రింది స్థాయి ఉద్యోగుల సహకారం ఎప్పుడూ తనకు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేశ్, ఏపీ యన్ జి జి ఓ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.రామాంజనేయులు, సంయుక్త కార్యదర్శి షేక్ మోమిన్, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి.మాధవి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కె.కోటేశ్వరమ్మ ఒంగోలు పట్టణ ఉపాధ్యక్షులు షేక్ కరీముల్లా, వి హరిబాబు, వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగులు పాల్గొని జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

## మార్గదర్శకులను త్వరగా గుర్తించాలి

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, డిఆర్డిఏ పిడి నారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. బాల శంకర్రావు, జిల్లా బిసి సక్షేమ అధికారి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## పార్టీ పదవులు పొందిన వారు నిబద్ధతతో పనిచేయాలి





జరుగుతుందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని దివాలా తీయించినా ఇలా ఒక్కొకటిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని తెలియజేశారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని తెలుగుదేశం ప్రభుత్వం గాడిలో పెడుతుందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో సిసి రోడ్లు వేస్తున్నామని, మార్కాపురం నియోజకవర్గంలోని గ్రామాలకు 390 కోట్ల రూపాయలతో ఇంటింటికి త్రాగునీరు అందించబోతున్నామని, మార్కాపురం మున్సిపాలిటీ, పొదిలి మున్సిపాలిటీలకు 200 కోట్ల రూపాయలతో ఇంటింటికి పైప్ లైన్ ద్వారా తాగునీరు అందించబోతున్నామన్నారు. త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి మార్కాపురం నియోజకవర్గంలో త్రాగు, సాగునీరు అందిస్తామని, త్వరలోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా సాకారం అవుతుందని తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందబోతుందన్నారు. అనంతరం మార్కాపురం పట్టణ, మండల, తర్లపాడు మండలాల గ్రామ కమిటీలను, మండల కమిటీలను పరిశీలకులు కనుమూరు బాజీ చౌదరి పర్యవేక్షణలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి మార్కాపురం పట్టణ, మండల, తర్లుపాడు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను నిర్మూలించినప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు



నిలపడానికి అందరూ కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాలు తయారీ, వినియోగం, రవాణా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు. కొందరు తమ స్వలాభం కొరకు విద్యా సంస్థలను లక్ష్యంగా చేసుకుని విక్రయాలు సాగిస్తున్నారన్నారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యం, జీవితం కృంగిపోతుందని, నైతిక విలువలు లేని వ్యక్తులుగా అశాంతితో నేర ప్రవృత్తిలోకి వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలలో చైతన్యం రావాలి, ఆరోగ్యకరమైన మంచి సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞపూనాలని ఆయన సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలను పూర్తిగా నిర్మించే బాధ్యత పోలీసులపై ఉందని వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మంచి సమాజ నిర్మాణం కొరకు విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే చెడును విడిచి పెట్టడం, మంచి విషయాలపై పిల్లలకు మార్గ నిర్దేశం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో గంజాయి వంటి మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి చెప్పారు. ప్రజలలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో అందరిని సమీకరించుకుని పెద్ద ఎత్తున ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాపట్ల పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఐదు వేల మందికి పైగా విద్యార్థులు, యువత, ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకం అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో 80% మేర గంజాయి కేసులు తగ్గాయన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు జిల్లాలో ఈగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు ఆలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించినా, విక్రయించినట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





# జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు విస్తరింప చేయడానికి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి








(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 26)

జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలను విస్తరింప చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పిలుపు నిచ్చారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఇండియన్ రెడ్ క్రాస్ అవార్డుల ప్రధా నోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో రెడ్ క్రాస్ సేవలు వెలకట్టలేనివున్నారు. రెడ్ క్రాస్ సభ్యత్వల నమోదుతో రాష్ట్రంలో బాపట్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చింద న్నారు. గవర్నర్ చేతుల మీదుగా "రెడ్ క్రాస్ బెస్ట్ అవార్డు" అందుకోవటం గర్వంగా ఉంద న్నారు.రెడ్ క్రాస్ సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే ప్రధమస్థానం నిలిచామన్నారు. కృష్ణానది వరదల సమయంలో వరద బాధితులకు రెడ్ క్రాస్ బృదం అందించిన సేవలు భేష్ అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు ఎంతో సహాయంగా ఉన్నయన్నారు. ప్రపంచంలో రెడ్ క్రాస్ మంచి స్వచ్ఛంద సంస్థ అని అన్నారు. విపత్తులు, అత్యవస ర సమయాల్లో రెడ్ క్రాస్ సేవలు అభినంద నీయమన్నారు. ప్రజల ఆరోగ్యం మరియు సంరక్షణలో రెడ్ క్రాస్ ముందు ఉంటుందని ఆయన అన్నారు. సభ్యత్వల నమోదు లో ముఖ్య పాత్ర పోషించిన అధికారు లకుజిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, అవార్డులను ప్రధానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షుడు నారాయణ బట్టు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించిన ఎక్సైజ్ అధికారులు

### విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### సీఐ కొండారెడ్డి




(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 26)

ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆధ్వర్యంలో కంభం గౌతమ్ డిగ్రీ కాలేజిలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు మరియు పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ ఎస్. కొండారెడ్డి మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్ వాడకం శారీరకంగా, మానసికంగా, సామాజికంగా తీవ్రమైన ప్రభావాలు చూపుతాయని తెలిపారు. అదేవిధంగా ఎన్ డి పి ఎస్ చట్టం (1985) గురించి వివరించారు. మాదక ద్రవ్యాల కలిగింపు, వినియోగం, రవాణా మరియు విక్రయం అనేది శిక్షార్హమైన నేరమని స్పష్టం చేశారు. డ్రగ్స్ వాడకాన్ని నివారించడంలో కుటుంబం, విద్యాసంస్థలు, సమాజం కలిసికట్టుగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో అవగాహన కలిగించేందుకు పోస్టర్లు, బ్రోచర్లు, వీడియోల ద్వారా ప్రచారం నిర్వహించారు. చివర్లో డ్రగ్స్ విముక్త సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కంభం ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల్లో ప్రజా వ్యతిరేకతను ఏర్పర్చిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు ఆరోపించారు. గురువారం ఒంగోలు విచ్చేసిన ఆయన స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు,ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా మోసం చేస్తున్నారు అని విమర్శించారు,గత వైసీపీ ప్రభుత్వంలో కరోనా కష్ట కాలంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నపటికీ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించామని అన్నారు,కూటమి ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజెప్పే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు.



# వెలుగొండ పై స్పష్టత ఇవ్వకుండా జగన్ పై విమర్శలా

### జగన్ పోరాటాల వల్లనే కదులుతున్న ప్రభుత్వ యంత్రాంగం
### సింగయ్య మృతిపై ప్రజల అనుమానాలు ప్రభుత్వం తీర్చాలి
### రప్పా రప్పా ఫ్ల కార్డులు టీడీపీ నేతలవి కావా
### దళితుల పాలిట హీరో జగన్
### మీడియా సమావేశంలో వైసిపి నియోజకవర్గ ఇన్ఛార్జి చుండూరి రవిబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై స్పష్టత ఇవ్వకుండా, జగన్ ను విమర్శించటం విడ్డూరంగా ఉందని వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జ్ చుండూరి రవిబాబు ధ్వజమెత్తారు. ఒంగోలులోని వైసిపి జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవిబాబు మాట్లాడుతూ జిల్లాకు వచ్చిన మంత్రి నుండి జిల్లాకు సంబంధించిన అభివృద్ధి పై నిజాలను ప్రజలు ఆశిస్తారని పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి అందుకు విరుద్ధంగా జగన్ను విమర్శించడమే లక్ష్యంగా వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత కుటుంబానికి చెందిన సింగయ్య ఎలా చనిపోయారు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగన్ కాన్వాయ్ లోని ఒక కారు సింగయ్యకు తగిలిందని, ఈ ప్రమాదంలో సింగయ్య కు మోకాలు మోచేతుల వద్ద గీచుకుపోయాయని పోలీసుల ఎఫ్ఐఆర్లో ఉందన్నారు. 108 లో మెరుగైన చికిత్స కోసం తరలించిన సింగయ్య స్వల్ప గాయాలకే మార్గ మధ్యమంలో ఎలా చనిపోయారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని దళితులు వైసిపి బ్రాండ్ అన్నారు. రైతులు, పేదలు, దళితులకు జగన్ ఒక హీరో అని పేర్కొన్నారు. రెంటచర్ల లోని మృతిని తన కుమారుని విగ్రహం పెడుతున్నామని పిలిచిన ఆహ్వానం మేరకే జగన్ రెంటచర్ల వెళ్ళారని, చంద్రబాబు నాయుడు పై ఆగ్రహంతో ఉన్న ప్రజలు, జగన్ కీ మద్దతుగా నిలిచేందుకు తండోపతండాలుగా వచ్చారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పొదిలిలో పొగాకు రైతులను జగన్ పరామర్శించిన తర్వాతే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి, అధికారులు రంగంలోకి దిగారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగన్ ప్రదర్శనలో రప్ప రప్ప ఫ్లెక్సీలను ప్రదర్శించింది టిడిపి నాయకులే నని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న జగన్ పై అక్రమ కేసులు పెట్టటం ఆపాలని హితవు పలికారు. ఈ సమావేశంలో వైసిపి కొత్తపట్నం మండల పార్టీ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి, ఒంగోలు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు మన్నే శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నగర కంటి శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఇమ్రాన్, రైతు వింగ్ జోనల్ ఇంచార్జ్ ఆళ్ల రవీంద్రారెడ్డి, ఒంగోలు నియోజక వర్గం యువత అధ్యక్షులు దేవా, పెట్లూరి ప్రసాద్, రామిరెడ్డి, గౌతమ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దనే రేషన్ పంపిణీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

65 ఏళ్ల పైబడిన వృద్ధులు, వికలాంగులు రేషన్ కార్డులకు రేషన్ డీలర్లచే ఇంటి వద్దనే జూలై నెల రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఈ గురువారం ఉదయం ఏడు గంటల నుండి ఒంగోలు నగరంలో ప్రారంభం చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వృద్దులు వికలాంగుల కార్డులకు జూలై నెల రేషన్ ముందుగానే రేషన్ డీలర్ల ఇంటి వద్దనే పంపిణీ కార్యక్రమాన్ని ఒంగోలు నగరం లోని సుజాత నగర్ ఏరియా లో ఒంగోలు నగర రేషన్ డీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బెజవాడ మురళీకృష్ణ ప్రారంభించారు.

# ప్రజల న్యాయవాది బొజ్జా తారకం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశించిన మార్గంలో జీవితమంతా పేద ప్రజలకు న్యాయ సేవ అందించిన ప్రజల న్యాయవాది బొజ్జా తారకం అని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఒంగోలు కర్నూలు రోడ్డులోని జేకే ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ప్రముఖ న్యాయవాది, రచయిత, సామాజిక ఉద్యమకారుడు బొజ్జా తారకం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కాలేజీ కరస్పాండెంట్ అనపర్తి కృష్టఫర్ అధ్యక్షత వహించగా డాక్టర్ నూకతోటి రవికుమార్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నాయకుడిగా, పత్రికా సంపాదకుడిగా, పేద ప్రజల న్యాయవాదిగా, సామాజిక ఉద్యమకారుడిగా బొజ్జా తారకం నిర్వహించిన పాత్ర ఎందరికో ఆదర్శం అన్నారు. భారతదేశంలో కులం వర్గం నిర్వహించే పాత్రని వివరిస్తూ బొజ్జా తారకం రచించిన' కులం వర్గం అనే పుస్తకం రాసారన్నారు. అంబేద్క రైట్ సైదాంతిక నిబద్ధతతో పాటు ఆయన పని విధానం కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల న్యాయవాది బొజ్జా తారకం గారికి నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. పలువురు న్యాయవాదులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసిన డాక్టర్ పిచ్చయ్య




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 26)

కొమరోలు మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలో చదువుతున్న 100 మంది పాఠశాల విద్యార్థులకు హిందీ కాపీరైటింగ్ పుస్తకాలు,పెన్నులు, పెన్సిల్లు,రబ్బర్లు మెండర్లు మొదలైన విద్యా సామాగ్రిని యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు మరియు ఇదే పాఠశాల హిందీ ఉపాధ్యాయులైన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పద్మజకు గురువారం అందజేయగా వాటిని పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మొర్రి.పిచ్చయ్య హిందీ ఉపాధ్యాయులుగా ఇదే పాఠశాలలో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ ప్రత్యేక శిక్షణ తరగతులను హరికుమార్ చౌదరి నిర్వహిస్తున్నారన్నారు. దాత మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సామాగ్రిని వినియోగించుకొని శ్రద్ధగా చదువుకోవాలని మరియు విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొని డాక్టర్ ఇచ్చాను అభినందించగా డాక్టర్ పిచ్చయ్య అభినందించగా విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన రాజు, చంద్రమోహన్, శివరాం , ఆదిలక్ష్మి, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, పకీరయ్య, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

# వంకాయలపాటికి సాహితీ లోకం ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)
ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మంగి గేయ కావ్య సృష్టికర్త, సాహితీ ప్రకాశిని, దాసరులు -విశిష్టాద్వైతము , వసివాడిన పసి మొగ్గలు, గరళ కంఠునిపదాలు తదితర గ్రంథాల రచయిత, గొప్ప వ్యాఖ్యాత, విద్యావేత్త, వినయ సంపన్నుడయిన డాక్టర్ వంకాయలపాటి రామకృష్ణ మరణం సాహిత్య లోకానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఒంగోలులోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో కళామిత్ర మండలి ( తెలుగు లోగిలి ) జాతీయ సంస్థ మరియు నరసం సంయుక్త నిర్వహణలో వంకాయలపాటి రామకృష్ణ నాల్గో వర్ధంతి సంస్మరణ సభ ఘనంగా జరిగింది. కళామిత్రమండలి జాతీయ అధ్యక్షుడు డా.నూనె. అంకమ్మరావు పర్యవేక్షణలో నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ వంకాయలపాటి రామకృష్ణ కళామిత్ర మండలి కి ప్రధాన కార్యదర్శి గాను, ఎన్టీఆర్ కళాపరిషత్తుకు పిఆర్ఒగా చేసిన సేవలు మర్చిపోలేనివని రామకృష్ణ ఒక మంచి భర్తగా, మంచి తండ్రిగా,ఉత్తమ ఉపాధ్యాయుడుగా , సాహితీవేత్తగా బహుముఖీన పాత్రలు పోషించాడని గుర్తు చేసుకున్నారు. తేళ్ళ అరుణ మాట్లాడుతూ విద్యా, వినయం, విద్వత్తు ,విజ్ఞానం కలబోసిన అద్భుతమైన వ్యక్తిత్వం రామకృష్ణది అని కొనియాడుతూ నరసం కార్య నిర్వహణలో రామకృష్ణ పాత్ర ఏనాడు మర్చిపోలేనిదని, అందుకే తన పేరిట ఒక సాహిత్య అవార్డును ప్రతి సంవత్సరం వారి కుటుంబ సభ్యులు అందిస్తున్నారని తెలియజేశారు. డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ రామకృష్ణ మంచి స్నేహితుడుగా,నిజమైన మానవత్వం ఉన్న వ్యక్తిగా, స్త్రీల పట్ల గౌరవభావంతో, ఎల్లప్పుడూ విద్యార్థులు పట్ల ప్రేమాభిమానాలతో ఉండే గొప్ప వ్యక్తి అని సంస్కారవంతుడని, కళామిత్రమండలి జాతీయ స్థాయికి ఎదిగే క్రమంలో రామకృష్ణ పాత్ర ఎంతో శ్లాఘించదగినదని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, శ్రీ కృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రాప్రసాద్ బాబు, ఓరుగంటి ప్రసాద్, యం సూర్యకుమారి, మిడసల మల్లికార్జునరావు, యువి రత్నం, బీరం అరుణ, నాళం నరసమ్మ, రాయపాటి సీతమ్మ, కె బాలకోటయ్య, గుంటూరు సత్యనారాయణ, నాగ మనోహర లోహియా తదితరులు పాల్గొని రామకృష్ణతో గల అనుబంధాన్ని స్మరించుకున్నారు. అనంతరం నిర్వాహకులు, రామకృష్ణ కుటుంబ సభ్యులు భార్య జయలక్ష్మి, కుమార్తెలు కళ్యాణి, బిందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పండ్ల తోట పెంపకం పనులను పరిశీలించిన ప్లాంటేషన్ మేనేజర్ శిరీష






(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 26)
మండలంలోని కొప్పునూర్ గ్రామ పంచాయతీలో పండ్లతోటల పెంపకం పనులు మరియు హస్నబాదు తండ లో కంపోస్టు పిట్ పనులు పరిశీలించచట జరిగింది. ప్లాంటేషన్ మేనేజర్ రైతులతో మాట్లాడి పండ్లతోతలను వేసే విదంగా వారికీ మొక్కలు ఫ్రీగా ఇస్తాము మొక్కలకు మెయింటినేషన్ వాటర్ రింగ్ అన్ని ఇస్తామని రైతులకు చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ శిరీష, గురజాల ఏపిడి మల్లికార్జునరావు, ఏపిఓ నాగ శ్రీనివాస్, గ్రామస్తులు సుధాకర్‌రెడ్డి, పండ్ల తోటల రైతులు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ కలివెల మరియదాసు, కేతావత్ మాణిక్, లాల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 26)
బాపట్ల జిల్లాలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలను నేషనల్ హెల్త్ మిషన్ వారి ఆదేశాల ప్రకారం గిరిజన తరగతులలోని(షెడ్యూల్డ్ ట్రైబ్స్) 40 సంవత్సరములు లోపు ఉన్న వారందరికీ నిర్వహించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ఎస్. విజయమ్మ జిల్లాలోని సిహెచ్వోలు, యం యల్ హెచ్ పి, ఏఎన్ఎంలు, వైద్యాధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో ఉన్న గిరిజనులలో 18822 మందికి సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని అన్నారు. వారిలో ఎవరికి ఇప్పటివరకు సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ కాలేదు. ఈ రోజు బాపట్ల పట్టణంలోని ఎస్ టి బాలుర వసతిగృహమును సందర్శించి వారికి ఈ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధి వారసత్వంగా వచ్చే రుగ్మతలలో ఒకటన్నారు. ఈ వ్యాధి వచ్చిన వారికి రక్త కణాల సంఖ్య తగ్గడం ,శరీరము, కళ్ళు పసుపు రంగులోకి మారటం, తీవ్రమైన కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటాయన్నారు. వైద్య పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స తీసుకుంటే ఉపశమనం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎం. మనోజ్ ప్రద్యోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళ అంత్యక్రియలకు ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 26)
పేదరికం పైగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన మరియమ్మ అంత్యక్రియలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలోని బేతని కాలనీ చెందిన మరియమ్మ అనే మహిళ అకస్మాత్తుగా మృతి చెందడంతో మన ఆర్గనైజేషన్ తరపున మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈమె భర్త గత రెండు సంవత్సరాల క్రితం మరణించి ఉండగా వీరికి ఇద్దరు ఆడపిల్లలు పేదరికంలో ఉండటంతో ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ పిలుపు మేరకు మట్టి ఖర్చులకు సాయం చేశామన్నారు.ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని కార్యదర్శి బత్తుల సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు సుభాని, బండ్రెడ్డి అంకమ్మరావు, విన్నకోట శ్రీనివాసరావు, రాబర్ట్ వెస్లీ, తన్నీరు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 26)
మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు.మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రమ శిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. కనిగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ గంజాయి, నార్కోటిక్ డ్రగ్స్, మత్తు పానీయాల వలన జరిగే అనర్థాల గురించి వివరించారు. డ్రగ్స్ మత్తులో యువత నేడు అనేక నేరాలు చేస్తున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. మాదకద్రవ్యాల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ 14405కు తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి విషయాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.అనంతరం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఇచ్చిన మొక్కలను కళాశాల ఆవరణలో నాటరు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ షేక్ ఖాసీం పీరా, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ వి రామరాజు, కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఎసి రాష్ట్ర చైర్మన్ కుమ్మరి కుంట సురేష్, గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.




## క్రికెట్ ఆటలో ప్రథమ బహుమతి పొందిన టీంను అభినందించిన మెడికల్ సూపరింటెండెంట్

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జూన్ 26)
పుల్లలచెరువు మండలం ఎండ్రపల్లి గ్రామపంచాయతీలో ఎండ్రపల్లి ఫ్రెండ్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



నిర్వహించినటువంటి క్రికెట్ పోటీలు గత శనివారం ముగిశాయి. ఈ పోటీలలో ఎర్రగొండపాలెం గవర్నమెంట్ హాస్పిటల్, ఎండ్రపల్లి హోమ్ టీం ఫైనల్ కి చేరాయి. ఫైనల్లో ఇరుజట్లు తలపడగా ఆరేవుల దేవిడ్సన్ కెప్టెన్‌గా ఎర్రగొండపాలెం గవర్నమెంట్ హాస్పిటల్ టీం గెలుపొంది మొదటి బహుమతి సాధించింది. మొదటి బహుమతి సాధించిన క్రీడాకారులను ఎర్రగొండపాలెం గవర్నమెంట్ ఏరియల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ అభినందించాడు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు అని మీరు ఈ బహుమతి సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉంది అని ఆయన క్రీడాకారులను ప్రశంసించారు. క్రికెట్ ఆడిన వారిలో డాక్టర్ జై కృష్ణ, డాక్టర్ మనోజ్ కన్నా, డాక్టర్ శివానందరావు, డాక్టర్ చలపతి నాయక్, సందీప్, షాకిర్, పాల్గొన్నారు.

## రుణాల నగదు వసూలుకు కలెక్టర్ ఉత్తర్వులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)
షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్, ప్రకాశం జిల్లా ఒంగోలు వారి ఆధర్యంలో మంజూరైన పథకాలకు 2015-16 నుంచి 2018-19 వరకు వివిధ పథకాల కింద వివిధ బ్యాంకుల నుంచి సబ్సిడి రుణాలు పొంది నగదు చెల్లించని లబ్ధిదారుల నుంచి నగదు వసూలు చేసేందుకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఎన్ఎస్‌డీసీ లబ్ధిదారుల సంఖ్య 429, లబ్ధిదారుల నుండి రావాల్సిన రూ.1054.00 లక్షలు, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ లబ్ధిదారుల సంఖ్య 225, లబ్ధిదారుల నుండి రావాల్సిన రూ.634.53 లక్షలు, ఇన్నోవ రవాణా వాహనములు, లబ్ధిదారుల సంఖ్య 57, లబ్ధిదారుల నుంచి రావాల్సిన రూ.715.47 లక్షలు, ఇతియాస్ రవాణా వాహనాలు-లబ్ధిదారుల సంఖ్య 36, లబ్ధిదారుల నుండి రావాల్సిన 232.96 లక్షలు నగదు బకాయిలు ఉన్నాయి. దీని ప్రకారం లబ్ధిదారుల నుండి ప్రతినెలా రూ.94 లక్షలు రికవరీ చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యాలయ అధికారులు ఆదేశించారు. ప్రతి వారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారు రుణ బకాయిలు వసూళ్ల గురించి సమీక్ష చేస్తున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం వారు విధించిన గడువు కాలం 60 నెలలు పూర్తయింది. కావున లబ్ధిదారులు వెంటనే రుణ బకాయిలు మొత్తం చెల్లించి రుణ విముక్తి పత్రం పొందాలని తెలిపారు. ఇందులకు అనుగుణంగా బకాయిలను లబ్ధిదారుల నుండి లేదా వారి హామీదారుల నుండి వసూలు చేయుటకు చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు రాష్ట్ర కార్యాలయము ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులు వారు చెల్లించవలసిన బకాయి వివరములు ఈ కార్యాలయము నందు తెలుసుకొని సదరు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే డి.డి రూపములో కానీ, కార్యాలయపు బ్యాంక్ ఖాతాలో కానీ ఇండియా ఒంగోలు-040010100149546) జమ చేసి కార్యాలయపు రశీదు, పొందవలసినదిగా కోరారు. ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యము వహించిన సదరు లబ్ధిదారుల పై చట్ట పరంగా తగు చర్యలు తీసుకొనుటకు సిఫార్సు చేయబడునని ప్రకటన ద్వారా తెలిపారు.

# గొర్రెలు, మేకలు పెంపకదారులకు నట్టనివారణ మందులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 26)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ వారు అమలు చేస్తున్న ఉచిత నట్ట నివారణ మందుల పంపిణీలో భాగంగా గురువారం మండల కేంద్రమైన పొన్నలూరులో గొర్రెలు మేకల పెంపకదారులకు ఉచితంగా నట్ట నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా పశు వైద్యాధికారి డాక్టర్ జె శివరామకృష్ణ మాట్లాడుతూ గొర్రెలు, మేకలలో అంతర పరాన్న జీవుల సమస్య ఎక్కువగా ఉండటం వలన జీవాలు రక్తహీనతకు గురై బరువులు తగ్గి, బక్క చెక్కి చివరకు జీవాల చనిపోవడం జరుగుతుందని తెలిపారు. సన్న జీవాలలో అంతర పరాన్న జీవుల నిర్మూలనకు ప్రతి మూడు నెలలకు ఒక్కసారి చొప్పున సంవత్సరంలో నాలుగు సార్లు తప్పనిసరిగా గొర్రెలకు, మేకలకు నట్ట నివారణ మందులు తాగించాలని, పెంపకదారులకు తెలియజేశారు. మందుల పంపిణీ జూన్ 26 నుంచి జూలై 10 వరకు నట్ట నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు మాల్యాద్రి, మండల నాయకులు మండవ ప్రసాద్, రైతులు రాము, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల ఎంపిక



## పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు
## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు
## తెలుగుదేశం పార్టీ బలం కార్యకర్తలే
## పార్టీ సంస్థాగత ఎన్నికల్లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
## ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో
## పార్టీ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తాం
## మండల పార్టీ నూతన అధ్యక్షుడు









**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 26)**

కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు నియోజకవర్గం పరిశీలకులు కె.కుసుమ కుమారి, రాష్ట్ర రైతు ఆర్గనైజేషన్ సెక్రటరీ రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, పామూరు మండలం మోపాడు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చుంచు కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారందరికీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు నాయకులే బలమని, గత ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యతను తాను తీసుకుంటానని ఎమ్మెల్యే గారు పార్టీ నాయకులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని మొత్తం పదవులను కైవసం చేసుకునేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కష్టపడాలని పార్టీ నేతలకు సూచించారు. నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు ఆయా మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పోయి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. ముందుగా పార్టీ అధ్యక్షుల ఎంపికలో భాగంగా, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులుగా పాలూరు - దొండపాడు గ్రామానికి చెందిన బుస్సారెడ్డి కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ప్రస్తుత గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావులను ఆయా మండలాల నేతలు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు, తిరిగి వారిని అధ్యక్షులుగా కొనసాగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ పరిశీలకులు కే కుసుమ కుమారి రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల శివప్రసాద్ రెడ్డి , పామూరు మండలం మోపాడు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చుంచు కొండయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వంలో కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అందరినీ కలుపుకొని పోయి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ మద్దతుదారులను

# చెంచు మహిళలకు మేకల పంపిణీ





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌చార్జి, జూన్ 26)**

నియోజకవర్గంలోని పాలుట్ల చెంచుగూడెంకు చెందిన 12 మంది చెంచు మహిళలకు, దోర్నాల మండలం కొర్రపోలు, పెద్దమంతనలా 5 మంది చెంచు మహిళలకు పుల్లలచెరువు మండలం మురికిమల్ల గారాపెంటలోని 4గురు చెంచు మహిళలకు గురువారం మేకలను పంపిణీ చేశారు. ఐటిడిఏ ద్వారా సీసీడీపీ పథకం కింద ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరక్షన్ బాబు సహకారంతో పీవో ఐటిడిఏ ద్వారా మేకల పెంపకం కొరకు మనిషికి మూడు చొప్పున కొనుగోలు చేసి చెంచులకు ఇవ్వడం జరిగింది. ఈ పథకం గురించి చెంచులు హర్షం వ్యక్తం చేశారు. పీవో ఐటీడీఏ ఏపీవో సురేష్ కుమార్ ఎన్ఆర్ఈజీఎస్ నాయక్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీశైలం, కేజీ నాయక్ ఏపీడి, వెలుగు ఐటిడి శ్రీశైలం, స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరావు , గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్లు, చెవుల అంజయ్య, కాండ్లావత్ సేవా నాయక్, బోడ శ్రీశైల పతి నాయుడు, సర్పంచ్ వెంకటాద్రిపాలెం, పిఓఐటీడీఏ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ 11 ఏళ్ల పాలన అప్రకటిత ఎమర్జెన్సీ

## బిజెపి పాలనలో మానవ హక్కుల హనన
## ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ ని విమర్శించే నైతిక అర్హత బిజెపికి లేదు
## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

మోదీ 11 ఏళ్ల పాలన బిజెపి ప్రభుత్వం ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమస్యలు బిజెపి పార్టీని నిషితంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975 వ సంవత్సరం జూన్ నెల 25వ తేదీన సరిగ్గా 50 సంవత్సరాల క్రితం ఆనాటి ప్రధానమంత్రి ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ ఆనాటి కాలమాన పరిస్థితులు కనుగుణంగా రాజ్యాంగానికి కట్టుబడి దేశంలో నెలకొన్న అంతర్గత శాంతి భద్రతలను కాపాడటం కోసం ప్రజాహితం కోరి రెండు సంవత్సరాల పాటు ఎమర్జెన్సీ విధిస్తే దాని సాకుగా చూపి కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం "రాజ్యాంగ హత్య దినోత్సవం గా"జరుపుకోవాడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు బిజెపి పై మండిపడ్డారు. మోడీ 11 ఏళ్ల పాలన లో హద్దులేని ద్వేష పూరిత ప్రసంగాలు చేయడం, పౌర స్వేచ్ఛను అణిచివేయడం, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలు రాయడం లాంటి దుశ్చర్యలకు బిజెపి పాల్పడుతుందని ఆయన దుయ్యబట్టారు. మోడీ సర్కార్ తమను విమర్శించే వారిని దుర్భాష లాడుతుందని, అంతేకాదు ఉద్దేశపూర్వకంగా ద్వేషం, మత తత్వాన్ని వ్యాపింప చేస్తుందనీ, రైతాంగ సమస్యల కోసం ఉద్యమి స్తున్న రైతులని ఖాలిస్థాన్ తీవ్రవాదు లు గా ముద్ర వేసి వేధిస్తుందని, కులగనను సమర్థించే వారిని అర్బన్ నక్సల్స్ గా పేర్కొంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు. జాతిపిత మహాత్మా గాంధీ హంతకులైన గాడ్సేను ఆరాధిస్తున్నారు, కీర్తిస్తు న్నారూ,గుడి కట్టి భజనలు చేస్తున్నారు. ఈ దేశంలో ఉన్న 30 లక్షల మంది మైనార్టీలు తమ ప్రాణాలు ఆస్తులు పోతాయేమోనని నిత్యం, క్షణం క్షణం భయంతో జీవిస్తున్నారని, దళితులు ఇతర అనగానే వర్గాలను లక్ష్యంగా చేసుకొని ద్వేషపూరిత ప్రసంగాలు చేసే వారికి రాజకీయాల్లో ఉద్యోగాల్లో ప్రమోషన్లు దక్కుతున్నాయని సైదా తీవ్రంగా విమర్శించారు. మోదీ హయాంలో రాజ్యాంగం పై దాడులు, పన్ను ఉగ్రవాదం ,వ్యాపార వాణిజ్య సంస్థలకు బెదిరింపులు, మీడియాపై నియంత్రణ , దర్యాప్తు సంస్థల దుర్వినియోగం ఎదేచ్చుగా కొనసాగుతుందని ఈ విధంగా దేశంలో అత్యవసర పరిస్థితి కొనసాగుతుందని సైదా తీవ్రంగా విమర్శించారు, ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ గురించి మాట్లాడే నైతిక అర్హత బిజెపికి లేదని వారి గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు తిప్పికొడతారని సైదా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కేకేసి చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నెం ప్రసన్న రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు కాకర్లపూడి వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు, ఇరిగినేని వెంకట నరసయ్య, జాకబ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ షేక్ మహబూబ్ అలీ, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రోమన్ ఐలాండ్ స్టోర్‌లో బాయ్స్, గర్ల్స్ కిడ్స్ వేర్‌ని ప్రారంభించిన ఆకుపాటి

## ఆకుపాటిని ఘనంగా సన్మానించిన రోమన్ ఐలాండ్ నిర్వాహకులు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 26)**

పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు శేష మహల్ పక్కన ఏర్పాటు చేసిన రోమన్ ఐలాండ్ రెడీమేడ్ క్లాత్ స్టోర్ ప్రారంభించి మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా గురువారం బాయ్స్ అండ్ గర్ల్స్ కిడ్స్ వేర్‌ని కూడా ప్రకాశం జిల్లా ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రోమన్ ఐలాండ్ నిర్వాహకులు ఆకుపాటిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ నమ్మకమైన బ్రాండ్ క్వాలిటీలతో వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని, కస్టమర్స్‌ని ఆకట్టుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు

# జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్ అవేర్‌నెస్ ర్యాలీ






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 26)**

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున డ్రగ్ అవేర్నెస్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. డాక్టర్ జివిఎల్ సుధారాణి చైర్ పర్సన్‌గా, డాక్టర్ వి శివప్రసాద్ కుమార్ లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్, సి హెచ్ వెంకటేశ్వర్లు లెక్చరర్ హిస్టరీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్‌గా పాల్గొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం. సందర్భంగా ప్రిన్సిపాల్ డ్రగ్స్ వాడుట వలన ఆరోగ్యము నశిస్తుందని, సమాజంలో చెడ్డ పేరు వస్తుందని వ్యాఖ్యానించారు. ఈ సమావేశం అనంతరం ర్యాలీ చేస్తూ, మాదకద్రవ్యాలు వాడరాదని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెరిట్ స్టూడెంట్‌కు నగదు బహుమతి అందించిన లాల్ ఫౌండేషన్ ప్రతినిధులు

## అభినందించిన విద్యుత్ శాఖ ఏడీ హరిబాబు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 26)**

ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన పొదిలి శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థిని తాహెరాని అభిందించి రూ.5000ల నగదు బహుమతిని పొదిలి విద్యుత్ శాఖ ఏడి హరిబాబు ద్వారా అందించిన లాల్ ఫౌండేషన్ అధినేత అలీ హజీర్. భవిష్యత్తులో ఇలాంటి ఉన్నత శిఖరాలు మరెన్నో అధిరోహించాలని కోరుకుంటూ శ్రీ వివేకానంద విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో అనేక ప్రతిభా పురస్కారాలు, రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధిస్తున్న శ్రీ వివేకానంద విద్యార్థుల విషయాలు తెలుసుకుని వారిని విద్యుత్‌శాఖ ఏడి హరిబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్స్ బోనం శ్రీనివాసరెడ్డి, కుమార్, లాల్ ఫౌండేషన్ ప్రతినిధి షర్మిల పాల్గొన్నారు.

# జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

### రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలి

### రానున్న లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చెయ్యాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్‌శాఖకు గుర్తింపు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నెల వారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా దర్యాప్తులో ఉన్న హత్య, పోక్సో రేప్ కేసులు, ప్రాపర్టీ నేరాలు, మిస్సింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, పెండింగ్‌లో ఉన్న కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, పెండింగ్ ఎన్‌బీడబ్ల్యూఎస్‌పై సీసీటీఎన్ఎస్ సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసుల నమోదు, నిందితుల అరెస్టు, విచారణ, ఛార్జిషీటు దాఖలు మరియు పెండింగ్ కేసులు తదితర అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీశారు. నేర నియంత్రణ, నేరాల ఛేదించుట, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, శాంతి భద్రతలకు పరిరక్షణకు అధికారులకు పలు కీలక సూచనలు, మెళకువలు తెలిపారు. ఈ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక కార్యచరణతో ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకుంటూ, ప్రతి ఒక్క పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పేలా కృషి చేయాలన్నారు. అపరిష్కృతంగా ఉన్న కేసులలో సమగ్ర దర్యాప్తు చేసి, మహిళా సంబంధిత నేరాల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట సమయం లోపల బాధితులకు న్యాయం అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అపరిష్కృత కేసులు, హత్య, మహిళలపై జరిగే నేరాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి కేసులు పరిష్కరించాలని, పోక్సో, రేప్, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, ప్రాపర్టీ కేసుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అలాగే ఆయా కోర్టు కేసులలో శిక్షల శాతం మరింత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలని, వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకు రావాలని, అరెస్టులు, చార్జ్ షీట్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పోక్సో మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని ఆదేశించారు. స్కూల్లు , కాలేజీలలో అవేర్నెస్ క్యాంపులు నిర్వహించాలని, పిల్లలకు బ్యాడ్ టచ్ మరియు గుడ్ టచ్ గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను పట్టుకోడానికి మరియు దొంగిలించబడిన సొత్తును రికవరీ చేయుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, పాత నేరస్థులపై మరియు చెడునడతగల వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, దొంగతనాలు, దోపిడీల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ చేస్తూ, నైట్ బీట్స్ బలోపేతం చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చేయాలని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ



ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డ్స్, బారికేడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యాక్సిడెంట్ కు సంబంధించిన ఎఫ్ఏఆర్, ఐఏఆర్ , డీఏఆర్ రిపోర్ట్స్ ను నిర్ణీత కాలవ్యవధిలో ఎంఏసీటీ కోర్ట్ కు పంపించాలని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేయాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రానున్న లోక్ అదాలత్‌లో రాజీపడదగిన కేసులను లిస్ట్ అవుట్ చేసి, ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో వ్యవహరిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించాలని, సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్‌శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. పోలీస్ సిబ్బంది నీట్ యూనిఫామ్ టర్న్ అవుట్ కలిగి ఉండాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో డిఎస్పి లు లక్ష్మీనారాయణ, నాగరాజు, రమణ కుమార్, డిసిఆర్బి సిఐ దేవప్రభాకర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పలువురు నాయకులకు వైసీపీ రాష్ట్ర పదవులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

ఒంగోలుకు చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాష్ట్ర స్థాయిలో పదవులు లభించాయి. పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను ఆదేశాలు మేరకు రాష్ట్ర రైతు విభాగం జోనల్ అధ్యక్షుడిగా కొత్తపట్నం మండలంకి చెందిన ఆళ్ల రవీంద్రరెడ్డి, సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శిగా ఒంగోలుకు చెందిన సానికొమ్ము రామిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా పదవులు పొందిన ఇరువురు ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త చుండూరి రవిబాబు, లంకపోతు అంజిరెడ్డి తోపాటు పలువురు వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం పదవులు పొందిన వారు మాట్లాడుతూ రైతు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు సమన్వయకర్త చుండూరి రవిబాబుతో పాటు జిల్లాలోని వైసిపి ప్రజా ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# బెల్టు షాపుల పై ఎక్సైజ్ అధికారుల దాడులు

## అక్రమ మద్యం సీజ్, ఒకరి అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 26)

మండలంలోని తురిమెర్ల గ్రామంలో అక్రమంగా 177 (180 ఎం ఎల్) మద్యం సీసాలు ,17 (650ఎం ఎల్) బీరు సీసాలు కలిగి ఉన్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోని, అతనిపై కేసు నమోదు చేశారు ఎక్సైజ్ అధికారులు. అక్రమ మద్యం దారుడిని విచారించగా తను రాచర్ల ,అనుములపల్లి మద్యం షాపులో ఎంఆర్పి ధరకు కొనుగోలు చేసి అధిక ధరలకు తురిమెళ్ళ గ్రామంలో అమ్ముకొంటున్నాడని చెప్పాడు. అనంతరం తన వద్ద నున్న మద్యం సీసాలను సీజ్ చేసి ఆ వ్యక్తిని అరెస్ట్ చేసి, గిద్దలూరు మెజిస్ట్రేట్ యందు హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలు అమ్మిన,బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ దాడులలో కంభం ఇన్స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి, తన సిబ్బంది జి రంగనాయకులు, శివాజీ, భాష, సంషీర్, రాజగోపాల్ పాల్గొన్నారు.

# వృద్ధులకు ప్రతినెల ఐదు రోజులు ముందే రేషన్ పంపిణీ

## తహసీల్దార్ శీలం శ్రీనివాసరావు




(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 26)

ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పథకాలలో భాగంగా వృద్ధులకు ప్రతినెల ఐదు రోజులముందే రేషన్ సరుకులు ఇళ్ల వద్దకే పంపిణీ చేస్తున్నట్లు కొండపి ఎమ్మార్వో శీలం శ్రీనివాసరావు తెలిపారు ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసినతాజా మార్గదర్శకాలు ప్రకారం వృద్ధులకు ప్రతినెలఐదు రోజులు ముందేవారి నివాసాలకు వెళ్లి అందిస్తున్నట్లు చెప్పారు వృద్ధులు, రేషన్ దుకాణాలకు రావాల్సిన అవసరం లేదన్నారు. ఈ విధానం వారికి సౌకర్యంగా ఉంటుందని ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు అనుసరిస్తూ మండలంలోని ప్రతి గ్రామంలో ఈ ప్రక్రియ సమద్వందగా అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతినెలఒకటో తేదీ ముందే వృద్ధులకురేషన్ సరుకులు పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ ప్రక్రియలో లోటు పాటు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని, ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఎమ్మార్వో తెలిపారు.

# నిషా ముక్త భారత్ అభియాన్ పై అవగాహన ర్యాలీ

## కందుకూరులో ఘనంగా నిర్వహణ

### మాదక ద్రవ్యాలపై అవగాహన పెంచాలి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 26)

అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు పట్టణంలో గురువారం నిషా ముక్త భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు డివిజనల్ పోలీస్ అధికారి వి. బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసు సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు కందుకూరు పోలీస్ స్టేషన్ నుండి వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించాలన్న సంకల్పంతో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. విద్యార్థులు నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ, డ్రగ్స్ ఫ్రీ ఇండియా అనే నినాదంతో చైతన్యవంతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్ తరాల ఆరోగ్యమే దేశం యొక్క నిజమైన సంపద. యువతను మాదకద్రవ్యాల వ్యసనపు ముప్పు నుండి కాపాడటమే ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ ప్రభుత్వం ఈ దిశగా గట్టి చర్యలు చేపడుతోంది.




ఈ లక్ష్య సాధనలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మిత్రులు, సమాజం మొత్తం భాగస్వామిగా ఉండాలి. యువతను సరైన మార్గంలో నడిపించడంలో ప్రతి ఒక్కరూ పాత్ర పోషించాలి. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వానికి తోడుగా ప్రజల సహకారం అవసరమని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పోలీసు అధికారులు, విద్యార్థులు ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.









# కనిగిరి నుంచి అరుణాచలంకు ప్రత్యేక బస్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 26)



కనిగిరి డిపో నందు గత రెండేళ్ల నుంచి ప్రతి నెల పౌర్ణమి రోజులలో అరుణాచలానికి సూపర్ లగ్జరీ స్పెషల్ బస్ నడపబడుతున్నదని కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తెలిపారు. జూలై నెలలో 8వ తేదిన రాత్రి కనిగిరిలో బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, కంచి, అరుణాచలం, తిరుత్తిని క్షేత్రాలను దర్శించుకొని 10 తేది రాత్రికి కనిగిరి కి చేరునని రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించబడిందన అన్నారు. ఒక్కొక్కరికి ఛార్జి రూ.2,200 అని తెలిపారు.

# 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 26)

కలుజువ్వలపాడు జవహార్ నవోదయ-2లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం పశ్చిమ ప్రకాశం జిల్లా, కలుజువ్వలపాడు ప్రాంతంలోని జవహార్ నవోదయ విద్యాలయం2 లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రవేశ పరీక్షకు సంబంధించి పత్రిక ప్రకటన విడుదల చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# డ్రగ్స్ లేని రాష్ట్రం లక్ష్యంలో
# ఇప్పటికే 99 శాతం విజయం

## వినుకొండలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు









(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 26)
కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం తీసుకుంటున్న చర్యల్లో 99 శాతం విజయం సాధించామని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రకటించారు. గత వైకాపా ప్రభుత్వం, జగన్ మత్తుపదార్థాలపై వచ్చే కమీషన్ల కోసం కక్కుర్తి పడి యువత భవితను నాశనం చేశారని, ఆ తప్పిదాలన మొత్తం సరిదిద్దుతున్నారని అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం వినుకొండలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. నరసరావుపేట రోడ్డులోని ఐనవోలు పోలీస్ స్టేషన్ వద్ద నుంచి శివయ్య స్తూపం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ నుంచి తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు సాగింది. విద్యార్థులు, యువత ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులు, యువతతో ఏర్పాటు చేసిన సదస్సులో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల్లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. గతంలో అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గత అయిదేళ్ల వైకాపా పాలనలో గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మారడం చాలా బాధాకరం. గత పాలకులు ఉన్నప్పుడు 1775మంది యువత నిరాశ, నిస్పృహల్లో ఆత్మహత్య చేసుకున్నారు. కారణం గత పాలకులే. వారి అయిదేళ్ల పాలనలో దేశంలో గంజాయి, డ్రగ్స్ ఎక్కడ దొరికినా వాటి మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే బైట పడేవి. ఏ రైతులు లాభసాటిగా లేరు. రాష్ట్రంలో ప్రతిరైతు నష్టపోయినా గంజాయి పండించిన రైతులు మాత్రం లాభపడ్డారు. గంజాయి రైతుల్ని ప్రోత్సహించిన చరిత్ర జగన్ ప్రభుత్వానిది. తెనాలిలో డ్రగ్స్‌కు అలవాటు పడి, ఆ నేరాల్లో ఉన్న వారికి జగన్ మద్దతు ఇచ్చాడు. ఏంటా నీచ సంస్కృతి. రౌడీలు, గంజాయి బ్యాచ్‌లకు జగన్ అండగా నిలిచాడు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదు. సిగ్గుపడాలి అలాంటి పనులు చేయడానికి. ఒక మాజీ సీఎం అలా కనీస బాధ్యత లేకుండా వ్యవహరించడం సిగ్గు చేటు. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి ఈగల్స్ టీమ్ ఏర్పాటు చేసి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ముందుకు సాగుతున్నాయి. గంజాయి, డ్రగ్స్, గుట్కాల మాట వినిపిస్తే తాట తీస్తున్నారు. 99శాతం ఫలితాలు సాధించారు. మిగిలిన 1శాతం విషయంలో కూడా కఠిన చర్యలు తీసుకున్నారు. ఇదే పని నాడు ఎందుకు చేయలేక పోయారు. ఈమత్తు పదార్థాలపై వచ్చే కమీషన్ల కోసం రాష్ట్ర యువత భవిష్యత్‌ను నాశనం చేశారు. ఈగల్స్ ద్వారా కాలేజీల్లో ఈగల్స్ క్లబ్స్ పెట్టి గంజాయిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 1972 అనే టోల్‌ఫ్రీ నంబర్ ఇచ్చి ఎక్కడ గంజాయి వాసన కనిపించినా చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఆ టోల్ ఫ్రీ నంబర్‌ను ప్రజలు అందరు ఉపయోగించుకోవాలి. డ్రగ్స్ మహమ్మారిని పారదోలాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులు, ప్రజలందరిపై ఉంది. ఈగల్స్ క్లబ్ ద్వారా డ్రగ్స్‌ను అరికట్టినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు జీవీ ఆంజనేయులు. జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్, సీఐ, ఎస్సైలు, ఎక్సైజ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్య విషయంలో ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

### సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు రూ.3,65,634 పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 26)
ప్రజల పేదల ప్రజల ఆరోగ్య విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆపద్బాంధవుడని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నలుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు అందజేశారు. లింగసముద్రం మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన చింతపల్లి శివకృష్ణకు రూ.2,63,171లు, కందుకూరు పట్టణం సింహాద్రి నగర్‌కు చెందిన తల్లపనేని నరసయ్యకు రూ.40,895లు, కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన దివి కోటేశ్వరమ్మకు రూ.25,000,ఉలవపాడు మండలం భీమవరం గ్రామానికి చెందిన దేవండ్ల వర్షిని రూ.36,568ల చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు ఇంత మొత్తంలో ఆరోగ్య విషయంలో చెక్కులు అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## రైతులందరికీ కౌలు రైతు కార్డులు అందించాలి



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 26)
మండల కేంద్రంలోని తాహల్దార్ కార్యాలయం నందు రైతులకు కౌలు రైతు కార్డులు అందించాలని తాహల్దార్ షేక్ నాగుల్ మీరా ఆదేశించారు. మండలం నందు 924 మంది రైతులను గుర్తించి కౌలు రైతు కార్డులను వెంటనే అందించాలని కోరారు. స్థానిక వ్యవసాయ సహాయకులు సహకారం తో సొంత పొలం కలిగిన రైతులతో మాట్లాడి ఎక్కడ ఇబ్బంది లేకుండా ఇవ్వాలని సూచించారు. కౌలు కార్డులు కాలపరిమితి కేవలం 11 నెలలు మాత్రమే కలిగి ఉంటదన్నారు. అందువలన సాగుదారుడు పత్రంపై సంతకం నెట్‌ఫ్లిక్స్ వలన భూ యాజమాని హక్కులకు ఎటువంటి భంగం వాటిల్లదని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వి రవికుమార్ మాట్లాడుతూ కౌలు రైతు కార్డులను కలిగిన రైతులకు ప్రభుత్వం ద్వారా వచ్చు విత్తనల రాయితీ, ఎరువులు రైతు సేవ కేంద్రం ద్వారా కొనుగోలుకు పురుగు మందులు రాయితీ, సూక్ష్మ పోషకాలు మందులు రాయితీ పొందవచ్చు అలాగే బ్యాంకు ద్వారా పంట రుణాలను పొందవచ్చు పంట నమోదు చేసుకుని తర్వాత వచ్చిన దిగుబడిని ప్రభుత్వ కేంద్రాలు యందు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు అమ్ముకునే సదుపాయం పంటలు అకాల వర్షాల అతివృష్టి మరియు అనావృష్టి ధ్వరా పెట్టుబడి రాయితీ పరిహాణరాలు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాలను పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్ఐ చైతన్య, వీఆర్వోలు, ఏఈఓ, విఏఏలు, విహెచ్‌ఏ పాల్గొన్నారు.

## పార్టీ పదవులు పొందిన వారు నిబద్ధతతో పనిచేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)
పార్టీ పదువులు అందుకున్న వారు నిబద్ధతతో పని చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కోరారు. నగరంలోని గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయం నందు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, పరిశీలుకులు అధ్యక్షతన ఒంగోలు నగర కమిటీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ పార్టీ పదవులు పొందిన ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి, పార్టీ కోసం గత వైసీపీ ప్రభుత్వంలో పోరాడిన వారికి పార్టీ కోసం కష్టపడిన వారందరికీ కమిటీల్లో న్యాయం చేస్తాను అన్ని హామీ ఇవ్వడం జరిగినది. గతంలో అధికారం లేని సమయంలో పార్టీకోసం కష్టపడ్డవారికి ఎక్కువ మందికి ప్రభుత్వ పదవులు వచ్చేలా ప్రయత్నం చేస్తున్నాను అని తెలియజేసారు. వైసిపి వారు అప్పుడే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారని మనందరం తిపికొట్టాలి, ఇప్పటికే అన్న మాటకు కట్టుబడి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సామాజిక పెంక్షన్లో ఒకసారిగా మూడు వేల నుంచి 4 వేలకు పెంచామని, కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ల అమలు చేశాం . ఈ మధ్యనే తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న వారందరికీ 13వేల రూపాయలు ప్రతి సంవత్సరం అందజేస్తున్నామని, దీంతో గ్రామాల్లో వార్డుల్లో మహిళలు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నామని, త్వరలో అన్నదాత సుఖీబవ కింద రైతులకు సంవత్సరానికి రూ.20 వేలు వారి ఎకౌంట్లో వేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే తెలుగుదేశం ప్రభుత్వం గాడిలో పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకలు ఇనకుండ సుబ్రహ్మణ్యం, దాసరి రాజా మాస్టర్, మోడీ వెంకటేశ్వర్లు, కాకర్ల కోటయ్య, రాపర్ల జగ్గారావు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## అంత్యక్రియలకు దాతల సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 26)
పొదిలి నగర పంచాయతీలోని ఇస్లాం పేటలో గురువారం అకాల మరణం పొందిన ఉత్తరాది రవణమ్మ (75) కి ఫ్రీజర్ బాక్స్‌ను పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పంపించారు. అంత్యక్రియలకు డబ్బులు లేక ఒక్కగానొక్క కుమార్తె పలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మానవత పొదిలి కమిటి మీడియా ప్రతినిధి షేక్ బాజీ కరీముల్లా దృష్టికి విషయం తెలియగానే వెంటనే స్పందించి ఆమె అంత్యక్రియలకు మానవతలోని దాతల సహకారంతో అందించే రూ.5000లను వారి కుమార్తెకు అందజేశారు. అలాగే స్మశానం వరకు కూడా మానవతా వాహనంలోనే ఆమె పార్థీవ దేహాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో అశోక్ బండి, కరీముల్ల బేగ్, భాస్కర్, బాజీ కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్ డే





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి అద్దంకి బస్టాండ్ వరకు రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహించిన ర్యాలీలో 75 మంది ఎన్‌సిసి క్యాడెట్లు, 34 (ఎ) ఆంధ్రా బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ వి మోహన్, బిఎన్ ఎన్‌సిసి సిబ్బంది పాల్గొన్నారు. వీరితో పాటు కంభం, గిద్దలూరు, మార్కాపురం, ఒంగోలులోని సంస్థలలో ర్యాలీలు, సెమినార్లు, ఉపన్యాసాలు నిర్వహించారు. ఇందులో ఎన్‌సిసి క్యాడెట్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షుడిగా రాచగల్లు సుబ్బారావు మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 26)
కందుకూరు నియోజకవర్గం టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం రోజున ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షుడుగా రాచగల్లు సుబ్బారావు మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



